ప్రజాశక్తి

గురువారం 15 డిసెంబర్ 2022 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఆకాశంలో ఇసుక!

- మూడున్నరేళ్లుగా ఇసు'కష్టాలు'
- ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వ నిర్ధేశిత ధర

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇసుక ధరలు ప్రజలకు అందుబాటులోకి రావడం లేదు. మూడున్నరేళ్లుగా ఇసుక సంక్షోభం వల్ల నిర్మాణ రంగం ఇప్పటికీ ఇబ్బందులను ఎదుర్కొంటోంది. గత ప్రభుత్వ హయాంలో ఉచిత ఇసుక విధానం వల్ల ప్రజలు రవాణా ఛార్జీలు చెల్లిస్తే ఇసుక దక్కేది. 2019 జూన్ వరకు ఉమ్మడి జిల్లాలో ట్రాక్టరు ఇసుక రూ.1500-2000కు దొరికేది. 2019 జులై నుంచి ఇసుక విధానం మార్చారు. అప్పటి నుంచి ఈ విధానాంలో ఎన్నో మార్పులు చేసినా సరఫరా మెరుగవకపోవడంతోపాటు ధరలూ తగ్గడం లేదు. ప్రస్తుతం గ్రామాలకు చేరే సరికి రీచ్‌లకు సమీపంలో ఉన్న వారికి సైతం ట్రాక్టరు ఇసుక రూ.5 వేల నుంచి రూ.6 వేలు చెల్లించాల్సి వస్తోంది. లారీ ఇసుక రూ.20-25 వేల వరకూ చెల్లించాల్సి వస్తోంది.

జిల్లాలో ఎక్కడైనా ఇసుక టన్ను రూ.475కు విక్రయించాలని ప్రభుత్వం చెబుతుండగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. రవాణా ఛార్జీలు లేకుండా కేవలం ఇసుక రూ.475గా నిర్ధేశించి సిఎం ఫొటోలతో ప్రభుత్వం ప్రకటనలు ఇస్తుండగా ఆచరణలో ఎక్కడా ఈ ధరలకు ఇసుక దొరకడం లేదు. రవాణా ఛార్జీలతో కలిపి ప్రభుత్వం నిర్ధేశించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారు. మధ్యవర్తుల ప్రమేయం ఎక్కువైంది.

కృష్ణా పరివాహక ప్రాంతంలోని వివిధ రీచ్‌ల నుంచి ఇసుక తీసే భాధ్యతను వైసిపికి చెందిన కృష్ణా, గుంటూరు జిల్లా నాయకులే నిర్వహిస్తున్నారు. గతంలో చెన్నయ్‌కు చెందిన జెపి సంస్థకు అప్పగించారు. వారి పేరున కాంట్రాక్టు కొనసాగుతున్నా వైసిపి నేతలే ఇసుక రీచ్‌లను నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంలో మాదిరిగానే రవాణా ఛార్జీలతోపాటు ప్రభుత్వం నిర్ధేశించిన ధర కంటే అదనపు వసూళ్లు కొనసాగుతున్నాయి. అమరావతి సమీపంలో ఉన్న గ్రామాలకు సైతం మూడు టన్నుల ట్రాక్టర్ ఇసుక ధర రూ.4వేల వరకు పలుకుతోంది. పెదకూరపాడు నియోజకవర్గంలో టన్ను ఇసుక ధర రూ.565గా నిర్ణయించగా అమరావతి పరిసరాల్లో టన్ను రూ.వెయ్యి తగ్గడం లేదు. కృష్ణానదికి సమీపంలోనే ఉన్న అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి.

వాహనం సమకూర్చుకోవడం, రీచ్ వద్దకు వెళ్లడం, స్టాక్ యార్డు ద్వారా ఇసుక తెచ్చుకోవడం సామాన్యులకు ప్రయాసగా మారడంతో గ్రామాల్లో ప్రజలు దళారీలను ఆశ్రయించక తప్పడంలేదు. రవాణా ఛార్జీలు అదనంగా వసూలు చేస్తున్నారని చెబుతున్నా చర్యల్లేవు. పిడుగురాళ్ల ప్రాంతంలో టన్ను ఇసుక రూ. 920కు ఇంటికి సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ధేశించగా టన్ను సగటున రూ.1500

▶ 2లో

సంగం డెయిరీని ప్రభుత్వ పరం చేస్తాం

- ప్రతి ఆర్‌బికెలో యానిమల్ అసిస్టెంట్ నియామకం
- అన్ని నియోజకవర్గాల్లో పశువులకూ అంబులెన్స్‌లు
- నిడుబ్రోలులో పశువైద్యశాల ప్రారంభంలో మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

రాష్ట్రంలోని పాల డెయిరీలన్నింటినీ ప్రైవేటు పరం చేసింది మాజీ సిఎం చంద్రబాబు నాయుడేనని, చిత్తూరు డెయిరీని నిర్వీర్యం చేసి హెరిటేజ్‌ను పెట్టారని పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శించారు. సంగం డెయిరీ ప్రజల సంస్థ కాగా ప్రైవేటు వ్యక్తులు దోచుకుంటున్నారని, ఎప్పటికైనా దాన్ని ప్రభుత్వ పరం చేస్తామని అన్నారు. అమూల్ డెయిరీ ప్రైవేట్ సంస్థ కాదని, కో-పరేటీవ్ సంస్థ అని, పాలు పోసేవాంతా దాని యజమానులేనని మంత్రి అన్నారు. నిడుబ్రోలులో రూ.86.5 లక్షలతో నిర్మించిన పశు వైద్యశాలను మంత్రి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ పాడి రైతులకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, ప్రతి ఆర్‌బికెలో ఒక యానిమల్ అసిస్టెంట్‌ను నియమించామని పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. 1.18 కోట్ల ఆవులు, గేదెలున్న మన రాష్ట్రంలో గతంలో మండలానికి ఒకట్రెండు పశు వైద్యశాలలుండేవని, ఇప్పుడు ప్రస్తుతం ప్రతి అర్‌బికెలో ఒక లైవ్‌స్టాక్ యూనిట్‌ను ఏర్పాటు చేసి, యానిమల్ అసిస్టెంట్ ఉంచుతున్నామని వివరించారు. అన్ని నియోజకవర్గాల్లో సంచార పశు వైద్యశాలలను ఏర్పాటు చేశామని, మరో 140 ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

పశువైద్యశాల ప్రారంభానంతరం రైతులతో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు. పక్కన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

▶ 2లో

ప్రత్తిపాడు మండలం మంగిపురంలో నీట మునిగిన మొక్కజొన్న పైరును పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

వర్షాలకు తీవ్ర నష్టాలపాలయ్యాం..

- పొలాల పరిశీలనకు వెళ్లిన రైతు సంఘం నాయకులు ఎదుట రైతుల ఆవేదన
- పరిహారం, విత్తనాలు ఇవ్వాలని, ధాన్యం మొత్తాన్నీ కొనాలని రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - పెదనందిపాడు

వర్షం ధాటికి మొక్కజొన్న, శనగ, మిర్చి పైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, తాము తీవ్ర నష్టాలపాలయ్యామని రైతులు ఆవేదనకు గురయ్యారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పెదనందిపాడు మండం ఏబీ పాలెం, జిజి పాలెం, రాయపాడు, పుసులూరు, ప్రత్తిపాడు మండలంలోని వంగిపురం, కాకుమాను మండలంలోని కొమ్మూరు, కాకుమాను, బికెపాలెం గ్రామాల్లో, పొన్నూరు మండలం మాచవరం, ములుకుదురు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పైర్లను రైతు సంఘం నాయకులు

▶ 2లో

ధాన్యం అమ్మిన రైతుకు స్లిప్ ఇస్తున్న కలెక్టర్ శివశంకర్

61 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటాం

- పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్
- వెల్లటూరులో కొనుగోలు కేంద్రానికి ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో 61 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం వెల్లటూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 92 వేల ఎకరాల్లో వరి సాగవగా 2.26 లక్షల టన్నులు పంట దిగుబడి వచ్చినట్లు వ్యవసాయ శాఖ నివేదించిందన్నారు. రైతులంతా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. జెసి

▶ 2లో

వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

నాణ్యత లేని సరుకును తిప్పిపంపండి

- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ
- అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం సరఫరాపై జోనల్ స్థాయి సమీక్ష
- మహిళా హాస్టల్ ప్రారంభోత్సవానికి ఆదేశాలు

2 లో

రేషన్ బియ్యం.. 20 క్వింటాళ్లు మాయం..

విజిలెన్స్ ఆకస్మిక తనిఖీ - డీలర్‌పై కేసు 2 లో

సంగం డెయిరీని ప్రభుత్వ పరం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పశువులకు కూడా అంబులెన్సులు, కాల్ సెంటర్ల ఏర్పాటులో భాగంగా నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ ఉందని, త్వరలో మరికొన్ని ఇస్తామని చెప్పారు. లంపిస్కిన్ వ్యాధి ఉత్తర భారతదేశంలోని పశువులకు ఎక్కువగా సోకుతోందని, మన రాష్ట్రంలో దాని నివారణకు ఇప్పటికే 58 లక్షల పశువులకు వ్యాక్సిన్ వేయించామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, విద్యాశాఖ డైరెక్టర్ డి.నారాయణరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ కె.పాములు పాల్గొన్నారు.

61 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఎ.శ్యాంప్రసాద్ మాట్లాడుతూ గన్నీ బ్యాగులు, కూలీలు, రవాణా సదుపాయాన్ని సిద్ధం చేశామన్నారు. బహిరంగ మార్కెట్‌లో మంచి ధరే ఉందని, రైతులు తమ పంట అమ్ముకోవచ్చని చెప్పారు. ధాన్యం కొనుగోలులో పాటించే విధానాలను పౌరసరఫరాల జిల్లా మేనేజర్ వరలక్ష్మి వివరించగా, వరి విస్తీర్ణం, దిగుబడి వివరాలపై జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి మాట్లాడారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖాధికారి మోహన్‌బాబు, కో-ఆపరేటివ్ సొసైటీ అధికారి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖాధికారి అంకారావు, తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పార్వతి పాల్గొన్నారు.

ఆకాశంలో ఇసుక!

(మొదటి పేజీ తరువాయి)

వరకు అమ్ముతున్నారు. కృష్ణానది చెంతనే ఉన్న మంగళగిరి నియోజకవర్గం గ్రామాల్లోనూ ఇంతే. కొల్లిపర మండలంలో ఉన్నరీచ్‌ల నుంచి దుగ్గిరాలకు ఇసుక తేవాలంటే ట్రాక్టరుకు రూ.5 వేలు వెచ్చించాల్సి వస్తోంది. తాడికొండ నియోజకవర్గంలో టన్ను రూ.545కు విక్రయించాల్సి ఉండగా రూ.1000-1200కు విక్రయిస్తున్నారు. ట్రాక్టరు ఇసుక రూ.4 వేలు వసూలు చేస్తున్నారు. తెనాలిలో టన్ను ధర రూ.535 ఉండగా రూ.900 వరకు విక్రయిస్తున్నారు. సగటున ప్రతి నియోజకవర్గంలో టన్నుకు రూ.500 నుంచి రూ.800 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్న నాడు-నేడు పాఠశాల భవనాలకు, గృహ నిర్మాణానికి, గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు వివిధ ప్రభుత్వ పనులకూ ఇసుక కొరత వెంటాడుతుండడం గమనార్హం.

18న పవన్ కల్యాణ్ సత్తెనపల్లి రాక

మృతి చెందిన కౌలు రైతులకు పరిహారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈనెల 18న పల్నాడు జిల్లా సత్తెనపల్లి రానున్నారు. మృతి చెందిన కౌలు రైతులకు పరిహారం చెల్లించేందుకు ఆయన సత్తెనపల్లి వస్తున్నారు. ఒక్కొ రైతు కుటుంబానికి రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వనున్నారు. దాదాపు 286 మంది కౌలు రైతులకు పరిహారం అందించనున్నారని జనసేన నాయకులు తెలిపారు.

పసికందు వైద్యానికి రూ.20 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -మంగళగిరి

చీరాలకు చెందిన గోపిరాజు రత్నం దంపతుల నెలరోజుల పసికందు ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతుండగా గుంటూరు నగరంలోని బ్లోసమ్స్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. ఇందుకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో మంగళగిరికి చెందిన విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.20 వేలు సేకరించారు. ఈ నగదును బుధవారం పాత మంగళగిరిలోని కార్యాలయంలో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు కాగితాల స్వాతి బాబు తండ్రి గోపి రాజుకు అందజేశారు. బాబు ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆమె కోరారు.

వర్షాలకు తీవ్ర నష్టాలపాలయ్యాం..

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెసుకున్నారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ మిర్చి ఎకరాకు రూ.60 వేల దాక రైతులు పెట్టుబడి పెట్టారని, పొలాల్లోకి నీరు చేరి పైరంతా దెబ్బతిందని చెప్పారు. పెదనందిపాడు మండలంలో మెట్ట పంటలు 50 శాతం దెబ్బతినగా, కాకుమాను, పొన్నూరు మండలాల్లో ఓదెల మీద, వరి నూర్పిడి దశలో ఉన్న ధాన్యం తడిసిందని, కుప్పల చుట్టూ నీరు చేరిందని తెలిపారు. జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో వరి దెబ్బతిందన్నారు. వరికి ఎకరాకు రూ.40 వేల వరకూ రైతులు పెట్టుబడి పెట్టారని, తాజా పరిస్థితులతో రూ.15 వేల వరకూ నష్టం వాటిల్లే అవకాశం ఉందని, కౌలురైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. ఈ నేపథ్యంలో తడిసిన, రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులకు సత్వరమే నష్టపరిహారం ఇవ్వడంతోపాటు అన్ని పంటలకూ బీమా సదుపాయం కల్పించాలని, రెండో పంట సాగుకు విత్తనాలు ఉచితంగా అందించాలని కోరారు. పరిశీలనలో నాయకులు కె.వెంకటశివరావు, సిహెచ్.యానాదులు, సిహెచ్.శివకృష్ణ, కె.వెంకన్న, సిహెచ్.గంగాధర్‌రావు, కె.రాఘవులు, కె.కోటేశ్వరరావు ఎ.వేణుప్రసాద్, ఎం.ఆదిశేషయ్య, ఎం.బాలకృష్ణ, పి.నాగమల్లీశ్వరరావు పాల్గొన్నారు.

నిబంధనలు సడలించి ధాన్యం కొనాలి

ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - కొల్లిపర

నిబంధనలను సడలించి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కొల్లిపర, పెదపద్రు, మున్నంగి, వల్లభాపురం గ్రామాల్లో రైతులను కౌలు రైతులను కలసి ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ధాన్యం అమ్మకాలతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడారు. తేమ శాతంతో సంబంధం లేకుండా పండిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట తుపాను వల్ల చేతికి రాకుండా పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. అకాల వర్షాలకు కోతకు వచ్చిన వరిపైరు నేలకొరిగిందన్నారు. దీంతో హార్వెస్ట్ మిషన్‌తో గంటకు కోయవలసినది, మూడు గంటలు పడుతుందన్నారు. ప్రభుత్వము ధాన్యము కొనుగోలు చేశాక మిల్లర్లకు చేరవేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని, వారం రోజులకే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతులు కె యుగంధర్, నలుకుర్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపర మండలంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న సాంబిరెడ్డి తదితరులు

నాణ్యత లేని సరుకును తిప్పిపంపండి

- **మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ**
- **అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం సరఫరాపై జోనల్ స్థాయి సమీక్ష**
- **మహిళా హాస్టల్ ప్రారంభోత్సవానికి ఆదేశాలు**

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించే నిమిత్తం సరఫరా చేస్తున్న సరుకుల్లో నాణ్యత లేకుంటే సంబంధిత ఏజెన్సీకి వెంటనే తిప్పి పంపాలని అధికారులను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి ఉషశ్రీ చరణ్ ఆదేశించారు. ఒంగోల్ జోనల్ పరిధిలోని జిల్లాల మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీలు, సిడిపిఒలతో స్థానిక జిల్లా పరిషత్‌లో మంత్రి బుధవారం సమీక్షించారు. జగనన్న సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్, బాలామృతం కిట్‌లు, కోడిగుడ్లు, పాల ప్యాకెట్ల కిట్ సరఫరా, వాటి వినియోగం, ఇతర అంశాలపై చర్చించారు. పోషకాహార కిట్‌లను లబ్ధిదార్లకు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, నాణ్యత లేని సరుకుల సరఫరా చేస్తున్న ఏజెన్సీలకు బిల్లులు నిలిపేయడంతోపాటు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయాలని చెప్పారు. పలు సమస్యలను అధికారులు ప్రస్తావించగా పరిష్కారానికి హామీనిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా అంగన్వాడీ ఫౌండేషన్ పాఠశాలలు, శాటిలైట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫర్నిచర్‌తో పాటు పూర్తిస్థాయి మౌలిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వైద్యారోగ్య శాఖలో అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా అంగన్‌వాడీల్లోని మహిళలకు, పిల్లలకు మెరుగైన వైద్యసేవలను అందిస్తామన్నారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు మొబైల్ ఫోన్ అందించి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ డ్యాష్‌బోర్డు ద్వారా వివరాలు తెలుసుకుని నిత్య పర్యవేక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇదిలా ఉండగా మంత్రిని జెడ్‌పి చైర్మన్‌పర్సన్ హెనీ క్రిస్టినా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహిళా ప్రాంగణంలో నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను మంత్రి పరిశీలించారు. వెంటనే ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. మంత్రి వెంటే పీడీలు మనోరంజని, అరుణ, ధనలక్ష్మి, ఉమా, సౌజన్య ఉన్నారు.

సంక్షేమ పథకాలు అందితేనే ఆదరించండి

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక బ్రాడీపేటలో బుధవారం సాయంత్రం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలిగిరిధర్, మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, డిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ, ప్రతి మనిషికీ సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మంచి జరిగిందని భావిస్తేనే ఆదరించండి అంటూ సిఎం జగన్ పిలుపు నివ్వడం ఆయన ధైర్యానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల రూపంలో ప్రజలను పీడించుకు తిన్నట్లు ఆరోపించారు. అయిన వారికి ఆకులు, కాని వారికి కంచాలు వేయడం చంద్రబాబు ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ, కరోనా వంటి కల్లోల సమయంలో కూడా ప్రజా సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం చైర్మన్, స్థానిక వార్డు అధ్యక్షుడు వెలుగూరి రత్నప్రసాద్, స్థానిక పార్టీ నేతలు అరవ తిమ్మరాజు, వలివేటి వెంకటరమణ, తాడేపల్లి విజయకష్ణ, హనుమంతు, మహేంద్ర గులేచా, భాగ్యారావు, డేవిడ్, విజయారెడ్డి, నాగరాజు, మాదాసు కిరణ్, పరిశపోగు శ్రీనివాసరావు, పి.చైతన్య పాల్గొన్నారు.

పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి- మేడికొండూరు

మిరప పంటలో నల్లతామర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సౌత్ ఏషియా బయోటెక్నాలజీ సెంటర్ శాస్త్రవేత్త భగీరథ చౌదరి అవగాహన కల్పించారు. మండలంలోని పాలడు గ్రామ సమీపంలో బుధవారం పెస్టిసైడ్స్ ఇండియా, సౌత్ ఏషియా బయోటెక్నాలజీ సెంటర్ సంయుక్తంగా మిరప రైతులు ఎదుర్కొంటున్న నల్ల తామర పురుగు నివారణ, సస్యరక్షణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సస్యరక్షణలో భాగంగా జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేప ఆధారిత మందుల పిచికారి వల్ల తామర పురుగు ఉధృతి తగ్గుతుందని తెలియజేశారు. మొక్కలకు సూక్ష్మ పోషకాలు అందించడం ద్వారా మొక్క బలంగా పెరగడంతో తామర పురుగుల ఉధృతి తట్టుకొని అధిక దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి రవీంద్ర, డాక్టర్ అమర్, మురళీకృష్ణ, తమిళనాడు వ్యవసాయ కళాశాల విరామ శాస్త్రవేత్త డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ అప్పలరాజు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

2వ నంబరు రేషన్ దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

రేషన్ బియ్యం.. 20 క్వింటాళ్లు మాయం..

విజిలెన్స్ ఆకస్మిక తనిఖీ - డీలర్‌పై కేసు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరులోని పలు రేషన్ దుకాణాల్లో విజిలెన్స్, రెవెన్యూ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 1, 2, 3, 4 నంబర్ దుకాణాల్లోని రికార్డులు, స్టాకును పరిశీలించారు. వెలవర్తిపాడు రోడ్‌లోని 2వ నంబరు దుకాణాలో దిగుమతి స్టాక్ రికార్డుకు, నిల్వలకు భారీ వ్యత్యాసాన్ని గుర్తించారు. 2383 కిలోల బియ్యం తక్కువగా ఉండడం, గత తనిఖీల్లో తేడా వచ్చిన 42 కిలోల కందిపప్పు వివరాలను సరిచేసుకోపోవడంతో డీలర్ ఎస్‌కె ఖాజా మొహిద్దీన్ అవకతవకలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. డీలర్‌పై మేడికొండూరు పోలీస్‌స్టేషన్‌లో 6ఎ కేసు నమోదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ఐ రామచంద్రయ్య, ఎజి ప్రసాద్, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు

వైద్యఖర్చులకు ఎస్‌టియు రూ.10వేలు సాయం

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను మండల పరిధిలోని పెద్దివారిపాలెం గ్రామానికి చెందిన వల్లూరి మోషే, బుల్లెమ్మాయి దంపతుల కుమారుడైన వల్లూరి సుధాకర్ మానసిక వైకల్యంతో గత 32 ఏళ్లుగా బాధపడుతున్నాడు. నిరుపేదలైన తల్లిదండ్రులకు ఆసరాగా వల్లూరి సుధాకర్ వైద్య ఖర్చుల నిమిత్తం ఎస్‌టియు కాకుమాను మండల శాఖ రూ.10వేలు వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, కాకుమాను మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జొన్నకూటి సుబ్బారావు, కాంద్రు సద్గుణరావు, జిల్లా కార్యదర్శి మద్దిరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలతో ఎరువు తయారీ

ప్రజాశక్తి-తెనాలి

మహిళలు సానుకూల దృక్పథంతో ఆలోచించి వ్యర్థాలతో ఎరువులు తయారు చేసుకోవచ్చని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ. రామచంద్రరావు సూచించారు. ఇంటి నుంచి వెలువడే చెత్తా చెదారాన్ని ఎరువుగా మలిచేందుకు హోమ్ కంపోస్టింగ్ విధానంపై మున్సిపల్ శానిటరి విభాగం సిబ్బంది మహిళలకు క్లీన్ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యర్థాలతో ఎరువును తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. శానిటరి సెక్రటరీలు పాల్ భూషణ్, డి.సాగరయ్య, ఎన్.ప్రవీణ్ కుమార్, ఎం.శాంతిప్రియదర్శిని, కె.సంధ్య, కె.సురేష్ పాల్గొన్నారు.

అరెస్టులపై టిడిపి శ్రేణుల నిరసన

వెల్దుర్తి పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన - ప్రధాన రహదారిపై రాస్తారోకో

ప్రజాశక్తి - మాచర్ల

తమ కార్యకర్తలను ఆక్రమంగా ఆరెస్టు చేసారంటూ, వారిని వెంటనే విడుదల చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి పోలీసుస్టేషన్ ముందు టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున బుధవారం ఆందోళన నిర్వహించారు. పోలీసుస్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన వెల్దుర్తి దళిత కాలనీకి చెందిన జూలకంటి బ్రహ్మారెడ్డి అభిమానుల కుటుంబంలో ఒక శుభకార్యం ఉంది. ఈ కార్యక్రమానికి బ్రహ్మారెడ్డి గ్రామానికి వచ్చారు. బ్రహ్మారెడ్డి వస్తున్న సందర్భంగా దళిత కాలనీకి చెందిన యువకులు కొందరు ద్విచక్రవాహనాలపై గ్రామ రహదారిపై ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. వారిలో ఒక ఇద్దరిని వెల్దుర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంగతి తెలుసుకున్న బ్రహ్మారెడ్డి ఆయన అనుచరులు, దళిత కాలనీకి చెందిన మహిళలు పోలీసుస్టేషన్ వద్దకి వెళ్ళి ఆందోళనకు దిగారు. తమ వారిని ఆన్యాయంగా అదుపులోకి తీసుకుని కొట్టడం ఏమిటని, వారిని వెంటనే విడిచిపెట్టాలని ఎస్.ఐపై వాగ్వాదం పెట్టుకున్నారు. వాళ్ళు మద్యం సేవించి ద్విచక్రవాహనాలపై కేకలు పెడుతూ అతి వేగంగా చక్కర్లు కోడుతున్నారని అందుకే అదుపులోకి తీసుకున్నట్లు ఎస్.ఐ వివరించారు. స్టేషన్ ముందు తెలుగుదేశం పార్టీ వారు గంట పాటు రాస్తారోకో చేయటంతో వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కల్గింది. ఈ సంగతి తెలుసుకున్న సిఐ సమీముల్లా వెల్దుర్తి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకోచ్చారు. వారు మద్యం సేవించి ద్విచక్రవాహనం నడపటం తప్పు అని, అందుకే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మీరు ఇక్కడ నుండి వెళితే, చట్టపరమైన ప్రోసిజర్స్ పూర్తి చేసి వారిని పంపిస్తామని తెలుగుదేశం నాయకులకు చెప్పటంతో వారు అక్కడి నుండి వెళ్ళిపోయినారు.

పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు

జూలకంటి బ్రహ్మారెడ్డి

పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యహరిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో దళిత కాలనీలో ఒక శుభకార్యక్రమానికి బ్రహ్మారెడ్డి హజరైనారు. తాను వస్తున్న సందర్భంగా ర్యాలీ చేస్తున్నారని తమ కార్యకర్తలను ఆరెస్టు చేసి కోట్టారని బ్రహ్మారెడ్డి వివరించారు. వైసిపి నాయకుల పర్యటనలో కూడ ఇలాంటి ర్యాలీలు జరుగుతుంటాయని, సదరు వైసిపి నాయకుల ర్యాలీలలో ఎప్పుడు ఎవరిని ఆరెస్టు చేసిన సందర్భం లేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు చేస్త తప్పు, వైసిపి వారు చేస్తే ఒప్పు అని ప్రశ్నించారు. తాగి వాహనం నడిపితే చట్టపరంగా కేసు పెట్టవచ్చుకాని, స్టేషన్‌లో వేసి కోట్టడం ఏమిటని ప్రశ్నించారు. కోట్టే అధికారం పోలీసులకు ఎవరు ఇచ్చారని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్ చేసి ఇబ్బంది పెడుతున్నారని, గతంలో ఒక కార్యకర్త చేయి విరగకోట్టారని పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేయాలని ఆయన కోరారు. చట్టవ్యతిరేకమైన పనులు చాల జరుగుతున్నాయని, గ్రామాలలో సారా ఏరులై పారుతుందని, ప్రతి గ్రామంలో బెల్టుషాపులు నడుపుతున్నారని జూదం, గుట్కా విక్రయాలు, రేషన్ బ్యియం మాఫియా విచ్చలవిడిగా తమ పనులు చేస్తున్నారని వారిని అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. దళిత కాలనీలో శుభకార్యక్రమానికి వచ్చిన బ్రహ్మారెడ్డికి కాలనీ వాసులు బ్రహ్మరధం పట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కుర్రి శివారెడ్డి, రాజబోయన మధు, వై పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి - నరసరావుపేట

రానున్న కోటప్పకొండ తిరునాళ్ళకి కోటప్పకొండ - పమిడిమర్రు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. రూ. 70 లక్షల నిధులతో చేపట్టనున్న కోటప్పకొండ పమిడిమర్రు రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ప్రముఖ శైశ క్షేతం కోటప్పకొండ తిరునాళ్లకు భారీ సంఖ్యలో యాత్రికులు వస్తారని, వారికి ఇబ్బంది కలుగ కుండా రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. గతేడాది నరసరావుపేట నుండి కొండ వరకు కొత్త బిటి రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. రానున్న తిరునాళ్లకు పమిడిమర్రు నుండి జె.ఎన్.టి.యు కళాశాల మీదగా వినుకొండ రోడ్డుకు చేరుకునేలా రోడ్డు ఎర్పడుతుందన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పమిడిమర్రు, కొండకావూరు, గురవాయపాలెం, యలమంద బ్రిడ్జిలను ఎమ్మెల్యే పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ శ్రీనివాసరావు, జడ్పిటిసి

పి.చిట్టిబాబు, కొండకావూరు సర్పంచ్ వెన్నపూస నాగిరెడ్డి,పమిడిమర్రు సర్పంచ్ దాసరి శ్రీనివాస రావు, ఎంపీటీసీ సేతు, మాజీ ఎంపీపీ తన్నీరు శ్రీనివాసరావు,గ్రామాల పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఎక్సైజ్ ఎస్ఐ సయ్యద్ కాలేషావలి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండల పరిధిలోని బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్ఐ సయ్యద్ కాలేషావలి హెచ్చరించారు. మాచర్ల మండలంలోని తాళ్ళపల్లి-1,విజయపురిసౌత్-2 ప్రభుత్వ దుకాణాలు, హరిత ఏపీ టూరిజం బార్ అండ్ రెస్టారెంట్లో ఎక్సైజ్ ఎస్ఐ సయ్యద్ కాలేషావలి బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ డీసీఎల్ పల్నాడు జిల్లా ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అధిక ధరలకు మద్యం అమ్మితే ఉద్యోగాలను తొలగించటంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలన్నారు. బెల్టు షాపులకు, దాబాలకు మద్యం విక్రయించకూడదన్నారు. ఏ వ్యక్తికైనా 3 సీసాలకు మించి మద్యం అమ్మకూడదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే మద్యం దుకాణాలను తెరిచి ఉంచాలన్నారు. బెల్టు షాపుల్లో మద్యం విక్రయించినా, అధిక ధరలకు మద్యం అమ్మినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఆయా ప్రభుత్వ మద్యం దుకాణాలలో రికార్డులను పరిశీలించి సూపర్వైజర్లకు, సేల్స్ మెన్ లకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎక్సైజ్ కానిస్టేబుల్స్ కె. యానాదిరావు,ఎం.వెంకటేశ్వర్లు ఉన్నారు.

బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్‌లో బ్లేడ్‌బ్యాచ్ ఆగడాలకు అడ్డాగా మారింది. బుధవారం ఉండవల్లి గ్రామానికి చెందిన ఉప్పు వెంకటేష్ అనే వ్యక్తిని బ్లేడ్‌బ్యాచ్ బైక్‌తో ఢీకొట్టింది. అదేంటని ప్రశ్నిస్తే దాడికి దిగారు. స్థానికులు పెద్ద ఎత్తున పోగవ్వడంతో ఓ యువకుడు పరారయ్యాడు. మరో వ్యక్తిని కరెంటు స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. తాడేపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతన్ని స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

ఆటో డ్రైవర్లకు సిఐ కౌన్సెలింగ్

ప్రజాశక్తి - మాచర్ల : అర్బన్ సిఐ బాలకృష్ణ పట్టణంలో తిరిగే ఆటో డ్రైవర్లును స్టేషన్‌కు పిలిచి ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. నియమ, నిబంధనల ప్రకారం ఆటోలు నడుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి ఆటో నడిపినా, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి ఆటోలను నడిపితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఐలు అరుణ, రంగారావు, సౌందర్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏడుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ ఎం. మధుసూధన్‌రావు బుధవారం తెలిపారు. పట్టణంలోని కొండమోడు సమీపంలో ఏడుగురుని అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుంచి రూ.9350 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి పాత జాతీయ రహదారి ఐజెసి వద్ద బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో భార్యభర్తలతో పాటు బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. మంగళగిరి వైపు నుంచి విజయవాడ వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని విజయవాడ నుంచి మంగళగిరి వెళ్తున్న ఆటో రాంగ్ రూట్‌లో వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ మీద వెళ్తున్న భార్యభర్తలతో పాటు వారి చిన్నకుమారుడికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108 ద్వారా విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మహారాజశ్రీ తెనాలి 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.2/2022

బిట్వీన్:
Veeramasuneni Harindra Varun ...వాది
ఎదిరి
Jasti Pramod ...ప్రతివాది
To,
Jasti Pramod, S/o Sambasiva Rao, Jetty Venkatramaiah Nilayam, Ithanagar, Tenali.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.19-12-2022 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 19-12-2022

R.Anitha,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి,
సెల్ నెం.8121716664

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
O.A. No. 828 of 2022

Between :
Kotak Mahindra Bank Limited, D.No.38-8-17, M.G. Road, Opp. AIR, Vijayawada - 520010 ...... Applicant Bank
And
To, **D.1 PVR Infras, Rep. by Mr. Vinnakota Yaswanth Kumar,** D.No.3-4-287, 3rd Floor, Main Road, SVN Colony, Guntur District - 522007
D.2 Mr. Vinnakota Yaswanth Kumar, D.No.4-9-82/A, 12 Ward, Patel Nagar, Bapatla, Guntur District - 522101
D.3 Mr. Pilla Venkateswara Rao, D.No.H.No.311, Flat No.201, Pranathi Grand - 2nd Lane, Rajendra Nagar, Guntur District, Andhra Pradesh - 522006.
D.4 Mr. Kosana Venkata Sai Koteswara Santosh Babu, D.No.3-4-244, Uma Maheswara Colony, Andhra Bank, Pattabhipuram, Guntur, Andhra Pradesh - 522006. ...... **Defendants**

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D.1 TO D3 BY WAY OF PAPER PUBLICATION

D1. PVR Infras, Rep. by Mr. Vinnakota Yaswanth Kumar, D.No.3-4-287, 3rd Floor, Main Road, SVN Colony, Guntur District - 522007
D2. Mr. Vinnakota Yaswanth Kumar, D.No.4-9-82/A, 12 Ward, Patel Nagar, Bapatla, Guntur District - 522101
D3. Mr. Pilla Venkateswara Rao, D.No.H.No.311, Flat No.201, Pranathi Grand - 2nd Lane, Rajendra Nagar, Guntur District, Andhra Pradesh - 522006.

1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10:30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **17.01.2023.** You are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and deterined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 2nd Day of December, 2022.

Signature of the Officer
Authorized to issue summons

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 25,180
మిర్చి ఎగుమతి	: 24,659
మిర్చి నిల్వ	: 10,067

మిర్చి ధరలు

	రూపాయలలో
334	12500 - 24500
నెం.5	13000 - 19600
273	14000 -24,500
341	10000 - 25500
4884	15000 - 21000
నాన్ ఎసి	
తేజ	9000 - 25000
బడిగి	115000 - 25000
దేవనూరు డీలక్స్	12500 - 26000
తాలుకాయలు	4,500 - 13,500
ఎసి	
334	12000 - 27000
నెం.5	19000 - 24300
341	15,000 - 15,000
4884	18,000-18,000
తేజ	10,000 - 23800
బడిగి	16,000- 26,500
తాలుకాయలు	5,000 - 11,000

ఇంటింటికి చేరని బియ్యం!

- ముప్పాళ్లలో అందుబాటులో లేని ఎమ్‌డియు వాహనం
- నాలుగు నెలలుగా పోలీస్‌స్టేషన్‌కే పరిమితం
- రేషన్ దుకాణాలకు కార్డుదారులు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన ఇంటి వద్దకే రేషన్ కార్యక్రమం మండల కేంద్రమైన ముప్పాళ్లలో మూలన పడింది. కార్డుదారులు రేషన్ దుకాణాలకు వెళ్ళి పడిగాపులు గాయకుండా ఉండేందుకని ఎమ్‌డియు వాహనాలను ఏర్పాటు చేయడం, అపరేటర్లను నియమించడం ద్వారా రేషన్‌ను పంపిణీ చేస్తోంది. అయితే, ముప్పాళ్లలో నాలుగు నెలల నుంచి ఎమ్‌డియు వాహనం పోలీస్‌స్టేషన్‌కే పరిమితమైంది. ఆ వాహనం ద్వారా రేషన్ పంపిణీ చేసే సమయంలో సివిల్ సప్లయిస్ అధికారులు తనిఖీ చేసి ఒక క్వింటా 62 కేజీల బియ్యం వ్యత్యాసం ఉందంటూ ఎమ్‌డియు ఆపరేటర్‌పై 6ఏ కేసు నమోదు చేసి ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకుని, మండల తహ శీల్దార్‌కు అప్ప గించారు. భద్రత దృష్ట్యా ఆ వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ వాహ నం కింద ముప్పా ళ్ల గ్రామ పరిధి లోని 13,14,15 నంబర్ల రేషన్ దుకాణాలు, తురకపాలెం లోని 30వ నం బర్ రేషన్ దుకాణం ఉంది. ఈ నాలుగు దుకాణాలపై సుమారుగా 1300 కుటుంబాల రేషన్ కారు దారులు ఉన్నారు. ఆ వాహనాన్ని తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌కు తం˘లించినప్పటి నుంచి ఆయా దుకాణాల పరిధి లోని కార్డు దారులు రేషన్ దుకాణం వద్దకే వెళ్లాల్సిన పరిస్థితి. రేషన్ దుకాణం వద్ద రద్దీ కారణంగా కార్డు దారులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. దీనికి తోడు సర్వర్ల సమస్యలు. కొం దరైతే రేషన్ తీసుకోకుండా వెళ్ళిపోతున్నారు. తక్షణమే ఎమ్‌డియు వాహనాన్ని, సంబంధిత అపరేటర్ కు అప్ప గించి రేషన్ పంపిణీ చేయడమా లేక వేరోక ఎమ్‌డియు వాహనాము ద్వారా రేషన్ అందజేయడమో చేయాలని కార్డుదారులు కోరుతున్నారు. ఈ విషయమై సత్తెన పల్లి ఆర్డీవో రాజకుమారిని వివ రణ కోరగా.. రేషన్ బియ్యంలో వ్యత్యాసం ఉండడంతో సివిల్ సప్లయ్ అధికారులు ఎమ్‌డియు అపరేటర్ మీద 6ఏ కేసు నమోదు చేశారు. ఎమ్‌డియు వాహనం, అప రేటర్ నియామక సమయంలో ప్రభుత్వ నిబంధనలు మేరకు కేటాయించడం జరిగింది. ప్రత్యా మ్నాయంగా వేరే వాహనం ద్వారా ఇవ్వడం కుదరదు. కేసు నమోదైన సంబంధిత అపరేటర్ కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకుంటే పరిశీలించి అనుమతి ఇస్తాము. అప్పటివరకు రేషన్ దుకాణాల ద్వారానే రేషన్ ఇవ్వడం జరుగుతుంది.

విద్యుత్ పొదుపునకు స్టార్ రేటింగ్ ఉపకరణాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. నరసరావుపేట సిపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. భావితరాలకు వారి వారి అవసరాలు తీర్చడానికి విద్యుత్ ఎంతో అవసరం ఉంటుందన్నారు. విద్యుత్ అవసరం లేని సమయంలో తప్పనిసరిగా 'స్విచ్ఛాఫ్'చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. తక్కువ విద్యుత్ తీసుకునేఎల్ఇడి బల్బులు, ట్యూబులైట్లు, ఫ్యాన్లను ఉపయోగించుకోవాలని అన్నారు. స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలను వాడటం వల్ల విద్యుత్ ను పొదుపుగా వాడుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సీనియర్ అసి స్టెంట్ బంగారయ్య పాల్గొన్నారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భగా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శివశంకర్ తదితరులు

17,18లలో సిఐటియు పల్నాడు జిల్లా మహాసభ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఈ నెల 17,18 తేదీల్లో వినుకొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో సిఐటియు విస్తృత సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాస్తూ కార్మికుల చట్టాలను ఉల్లంఘిస్తుందని ఆమె మండిపడ్డారు. మరోపక్క కార్మికులను అణగ దొక్కుతూ వెట్టీ చాకిరీ చేస్తుందని ఆమె అన్నారు. రానున్న కాలంలో కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఈ ఐక్య పోరాటాల కోసం కార్మికులం దరూ కలిసికట్టుగా ఉండాలని దాని కోసమే ఈ నెల 15న మండలంలో జరిగే సిఐటియు మండల మహా సభను ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న బోజన నిర్వాహకులు,మున్సిపల్ వర్కర్స్, విఆర్ఏలు అందరూ పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సిఐటియు ముప్పాళ్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.సూర్య ప్రకాశరావు, యర్రంశెట్టి సుబ్బారావు, గారాజాలయ్య,పఠాన్ సైదా ఖాన్, సిహెచ్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్, షాట్ పుట్ పోటీల్లో 'ధనలక్ష్మి' విద్యార్థుల ప్రతిభ

టి. పద్మ ప్రణీత

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ చుండు వెంకట్రావు బుధవారం తెలిపారు. విద్యార్థిని టి. పద్మ ప్రణీత ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వ్యాయామ విభాగం ఆధ్వర్యంలో అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని 100 మీటర్ల రన్ లో కాంస్య పతకం, 200 మీటర్ల రన్ లో బంగారు పతకం సాధించినట్లు చెప్పారు. అలాగే, డి.రాజావర్మ షాట్ పుట్ లో రజత పతకం సాధించినట్లు తెలిపారు. జనవరి 10 నుండి తమిళనాడు రాష్ట్రంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ లో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్స్ పోటీలలో పద్మ ప్రణీత ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ ఎం. రామ శేషగిరిరావు, వై సురేష్, ఎం. సురేష్ కుమార్, ఆర్. బలరాం నాయక్, ఎం.దాసు అభినందించారు.

స్కూల్ గేమ్స్ రాష్ట్ర జట్టుకు 'గీతమ్స్' విద్యార్థి

ప్రజాశక్తి - వినుకొండ

ఈ నెల 13న నిడమూరు జడ్పీహెచ్ స్కూల్‌లో జరిగిన అండర్-14 ఖో ఖో సెలక్షన్స్‌లో పట్టణానికి చెందిన గీతమ్స్ హై స్కూల్ విద్యార్థి ఎస్.ప్రమోద్ (8వ తరగతి) రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. ఎంపికైన విద్యార్థి కర్నూలు జిల్లాలోని ఆత్మకూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొంటాడని అన్నారు. ఈ సందర్భంగా ప్రమోద్‌ను గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ప్రిన్సిపాల్ కష్ణవేణి వ్యాయామ ఉపాధ్యాయులు డి అశోక్, టి భాను ప్రకాష్, డి.శ్యాంబాబు, ఎస్కే మెహరున్నిసా, ఉపాధ్యాయులు అభినందించారు.

మండల స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-ఈపూరు

సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన పోటీల ద్వారా విద్యార్థుల మేధస్సు మెరుగుపడుతుందని జడ్పిటిసి తుర్లపాటి చౌడయ్య అన్నారు. మండలంలోని బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్పి టిసి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ పోటీలలో కొచ్చర్ల, కొండ్రముట్ల, ఈపూరు, ముప్పాళ్ళ,ఇనిమెళ్ళ విద్యార్థులు హాజరై పలు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించినట్లు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వీరప్పయ్య తెలిపారు.ఈ ప్రదర్శనలో ఎస్.శ్రీలక్ష్మి (బొగ్గరం), ఎం.గ్రేసీ (ఈపూరు) షేక్ నశీర్ (ముప్పాళ్ళ), బి.రాజేష్ (కొచ్చర్ల) భాస్కర్ (ఇనిమెళ్ళ) విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ జి రమేష్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు

కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

అవసరమైనచోట డ్రైనేజీ కొత్త నిర్మాణాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్థానిక ఏరియా వైద్యశాలలో డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రి, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ అంబటి రాంబాబు అధికారులను ఆదేశించారు. ఏరియా వైద్యశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆసుపత్రిలో పాడైపోయిన డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయటంతో పాటు అవసరమైనచోట కొత్త డ్రైనేజీ నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొత్తగా ఫ్యామిలీ మెడిసిన్ సిట్ అప్లయ్ చేశామని దానికి అవసరమైన నిధుల విడుదలకు ఆదేశాలు ఇచ్చారు. ఆక్సిజన్ ప్లాంట్ మరమ్మతులకు సంబంధించిన నిధుల విడుదలకు కమిటి ఆమోదం తెలిపింది. ఆపరేషన్ థియేటర్‌లో కొన్ని మరమ్మ తులకు, ఇంకా అవసరమైన ఏర్పాట్లకు అవసరమైన నిధులకు కమిటీ అంగీకరించింది. ఆసుపత్రిలో రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విషయాన్ని కమిటీ సభ్యులు మంత్రికి తెలిపారు. ఈ నెల 21న ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు మంత్రికి చెప్పారు. సమావేశంలో ప్రధాన వైద్యులు డాక్టర్ వెంకట్రావు, ఆర్ఎంఒ శోభారాణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

ప్రభుత్వ స్థలాల్లో చెట్లు నరికేసి...

ప్రజాశక్తి - ముప్పాళ్ల

'మొక్కలు పెంచండి.. పర్యావరణాన్ని కాపాడండి' అని ప్రభుత్వం చెబుతుంటే అందుకు భిన్నంగా ప్రభుత్వ స్థలాల్లో చెట్లు నరికి సొమ్ము చేసుకుంటున్నారు కొందరు వ్యక్తులు. మండల కేంద్రం ముప్పాళ్లలో జరిగిన ఘటనే ఇందుకు ఉదాహరణ. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలలో చెట్లను గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నరికి తరలించుకుపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఐదు చెట్లను నరికి అమ్ముకున్నట్లు సమాచారం. ఈ విషయమై పిహెచ్‌సి డాక్టర్ రమాదేవిని వివరణ కోరగా చెట్లు నరికిన విషయం తనకు తెలి యదని చెప్పారు. మండలంలో ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగు తున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలు వినపడుతున్నాయి.

మట్టిఖర్చుల నగదు అందజేత

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



మండలంలోని లింగంగుంట్ల పంచాయతి పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన మేకల హేమలతకు వైఎస్సార్ బీమా 10,000/- నగ దును పంచాయతి కార్యదర్శి కె.వి. శివ ప్రసాద్ బుధవారం అందజేశారు. ఇటీవల మేకల వెంకట కోటిరెడ్డి మరణించాడు. నామిని, ఆయన భార్య హేమలతకు మట్టి ఖర్చుల నిమిత్తం ఈ నగదు అందజేశారు. మిగిలిన రూ.90,000/- నామిని అకౌంట్‌లో ప్రభుత్వం జమ చేయనున్నట్లు ప్రసాద్ తెలిపారు. సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ వినీత, వాలంటీర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛాంద్‌బాషా

క్యాబినెట్‌లో ఉద్యోగుల ప్రస్తావన లేకపోవటం దారుణం

ప్రజాశక్తి-గుంటూరు

బకాయిలు, వేతనాలు, తదితర సమస్యలతో సతమతం అవుతున్న ఉద్యోగులు, పెన్షనర్ల గురించి క్యాబినెట్ సమావేశంలో ప్రస్థావన లేకపోవటం తీవ్ర నిరాశకు గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.చాంద్‌భాషా అన్నారు. గుంటూరు మెడికల్ కాలేజి ప్రాంగణంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన ఎపిజిఇఎ సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్‌లో క్రిస్మస్ పండుగ వస్తుందని, కనీసం ఒక డిఎ కూడా ప్రకటించకపోవటం అన్యాయమన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రాధాన్యత అంశంగా తీసుకోకపోవటం బాధాకర మన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఉద్యోగులకు రావాల్సిన వేతనాలు, డిఎ, ఇతర బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు కరీముల్లాషా ఖాదరి, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర ఉపాధ్యక్షులు పెదరత్తయ్య, పాల్గొన్నారు.

పండ్లు అందచేస్తున్న నాయకులు

వృద్ధులకు ఎల్ఐసి ఉద్యోగులు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ నాయకులు, యూనియన్ వ్యవస్థాపక నాయకులు చంద్రశేఖర బోస్ 101వ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక నెహ్రూ నగర్, వెంకటాద్రి పేటలోని వృద్ధాశ్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజనల్ సంయుక్త కార్యదర్శి వివికె.సురేష్, నాయకులు ఎం.రాజేశ్వరరావు, ఆర్‌విఎస్ శ్రీనివాస్, జె.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంతోష్‌మిశ్రా

ప్రమాదాల్లేని ప్రయాణమే విజయం

కిట్స్ సదస్సులో సైకిల్ యాత్రికుడు సంతోష్ మిశ్రా

ప్రజాశక్తి - గుంటూరు

వాహనాలు నడిపేటప్పుడు అహంకారం, నిర్లక్ష్యం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని సైకిల్ యాత్రికుడు సంతోష్ మిశ్రా అన్నారు. రహదారి భద్రతపై కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో జీవన్ కౌశల్ ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సంతోష్‌మిశ్రా మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు సుమారు 7 లక్షల కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణించానని, భారత్, పాకిస్తాన్, చైనా, శ్రీలంకలో సైకిల్ యాత్ర చేశానని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై తాను యాత్రద్వారా ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాదాలు వాటిల్లకుండా వాహనాలు నడపడాన్నే పెద్ద విజయంగా యువత భావించాలని సూచించారు. మొటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘశరావు మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన వారికి వెంటనే సాయం అందిస్తే వారి ప్రాణాలను కాపాడొచ్చని, సాయపడిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుడ్ సామరిటన్ అనే ప్రసంశా పత్రాన్ని, నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తాయని తెలిపారు. కార్యక్రమములో ప్రిన్సిపల్ డాక్టర్.పి.బాబు, అధ్యాపకులు, జీవన్ కౌశిల్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై విస్తృత అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

ఎంతో విలువైన విద్యుత్‌ను పొదుపుగా వినియోగి ంచడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఇంధన శాఖ అధికారులకు సూచించారు. బుధవారం కలక్టరేట్‌లో జాతీయ ఇంధన పొదుపు వారోత్స వా ల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖ రూపొందించిన స్టిక్కర్లు, కరపత్రాలు, ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యుత్ వధాను అరికట్టడం, విద్యుత్ ఉప కరణాలు ఉపయోగించే మెళు కువలతో పాటు ఇంధన పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇంధన శాఖ అధికారులకు సూచించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఎన్‌జిఓలను, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీసిపిడిసిఎల్ ఎస్.ఈ మురళి కష్ణ యాదవ్, ఆర్‌అండ్‌బి ఈఎస్‌ఈ నిర్మల, జిఎంసి ఎస్‌ఈ భాస్కర రావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, నగర కమిషనర్ తదితరులు

నూతన భవనం కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్

ధ్రువపత్రాలు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో కొత్తగా నిర్మించే బహుళ అంతస్తు నిర్మాణాలకు లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్.టి.పి.)లు తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువ పత్రాలతోనే డి.పి.ఎం.ఎస్. లో అప్ లోడ్ చేయాలని, లేకుంటే తగు చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. బుధవారం కమిషనర్ గోరంట్ల, ఉద్యోగ నగర్ ప్రాంతాల్లో ఎన్.ఓ.సి.కి దరఖాస్తు చేసుకున్న భవనాలను లేజర్ మెజరింగ్ మెషిన్ ద్వారా పరిశీలించి, పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్.టి.పి.లు నూతనంగా బహుళ అంతస్తు భవనాలకు అనుమతుల కోసం ఆన్‌లైన్ ద్వారా డి.పి.ఎం.ఎస్.లో తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువ పత్రాలు, నిబంధనలకు అనుగుణంగా ప్లాన్ కోసం దరఖాస్తు చేయాలని, లేకుంటే తదుపరి అనుమతుల జారీ నిలిపివేయడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణదారులు కూడా ఎల్.టి.పి.లను నిబంధనలకు అనుగుణంగానే దరఖాస్తు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అప్‌లోడ్ చేసే ఎల్.టి.పి.ల లైసెన్స్‌ల రద్దుకు చర్యలు తీసుకుంటామన్నారు. మాస్టర్ ప్లాన్ ఎలైన్మెంట్ కానీ, మాస్టర్ ప్లాన్‌లో చేసిన భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ అనుమతులు ఇవ్వబడవన్నారు. మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగానే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని, లేని వాటి పై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సెట్ బ్యాక్ పోర్షన్‌లో, రోడ్ వైడినింగ్ పోర్షన్‌లో ఎటువంటి నిర్మాణం చేసినా, నిర్ణీత ఎత్తు మించినా ఆక్యుపెన్సీ ఇవ్వడం జరగదన్నారు. రెయిన్ వాటర్ హార్వెస్ట్ పిట్‌లు నామమాత్రం కాకుండా పక్కాగా పని చేసేలా కనెక్షన్ చేయాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ మూర్తి, ఎసిపిలు అజయ్‌కుమార్, బాబురావు, టిపిఎస్‌లు పాల్గొన్నారు.

వలంటీర్ల ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీగా ఉన్న వార్డు వాలంటీర్ల పోస్టులకు బుధవారం డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కష్ణయ్య ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టలకు ఆన్‌లైన్ ద్వారా 82 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో కొందరికి సరైన ధ్రువ పత్రాలు లేనందున వారి దరఖాస్తులు తిరస్కరించటం జరిగిందని, ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల పరిశీలన అనంతరం 64 మందిని అర్హులుగా ప్రకటించామని, వారిలో 41 మంది ఇంటర్వ్యూకి హాజరయ్యారని తెలిపారు. వాలంటీర్లుగా ఎంపికైన వారి ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, ఎంపిక కాబడిన వార్డు వాలంటీర్లు ఈ నెల 16 నుండి విధుల్లోకి చేరవలసి ఉంటుందని తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న హెనీ క్రిస్టినా, సురేష్‌కుమార్

టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్

ప్రజాశక్తి-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్ట్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జెడ్పిలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, హార్వెస్ట్ ఇండియా అధినేత కత్తెర సురేష్‌కుమార్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం జెడ్పీ సిఇఒ జి.శ్రీనివాసరెడ్డితో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో జెడ్పి అకౌంట్స్ అధికారి జి.శ్రీనివాస రావు, టైపిస్ట్స్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బి.విజయ్‌కుమార్, కె.సూరి బాబు, విఎస్.శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.భరత కుమార్, పి.అమ్మయ్య, బి.లక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ కృష్ణ సందీప్

ఎపిడబ్ల్యూజెఫ్ ఆధ్వర్యంలో వేడుకలు

ప్రజాశక్తి-తెనాలి: ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజ చైతన్యానికి పాటుపడుతున్న పాత్రికేయుల సేవలను మైత్రి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఎ.కృష్ణసందీప్ కొనియాడారు. అంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తెనాలి డివిజన్, నియోజకవర్గ నాయకత్వంలో స్థానిక ఎన్జీవో కల్యాణ మండపంలో మంగళవారం సెమి క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత క్రిస్మస్ స్టార్‌ను నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్, క్యాండిల్స్‌ను సీనియర్ నాయకులు తేళ్ళ రవీంద్ర ఆవిష్కరించగా, క్రిస్మస్ కేక్‌ను డివిజన్ అద్యక్షులు మంచికలపూడి రవికుమార్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ సందీప్ మాట్లాడుతూ క్రిస్ సంబరాలను పాత్రికేయులు సమిష్టి బాఘస్వామ్యంతో నిర్వహించుకోవటం అభినందనీయమన్నారు. డిపిఆర్ఒ శ్యామ్ ఫెడరేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త జార్జి థామస్, కె.రమేష్‌కుమార్, నరేష్ కుమార్ జైన్, కనపర్తి రత్నాకర్‌ను, మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అచ్యుత సాంబశివరావును ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి పుట్ల పున్నయ్య, ఎస్ఎస్ జహీర్, జి.ప్రకాశరావు, ఎం.ప్రసాద్, వి.భూషణం, ఎం.సుబ్బారావు, ఎన్‌జే శామ్యూల్, ప్రేమ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కన్నాతో నాదెండ్ల భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ బుధవారం రాత్రి కలిశారు. గుంటూరులోని కన్నా నివాసానికి వచ్చిన ఆయన కొద్ది సేపు వివిధ అంశాలపై చర్చలు జరిపారు. కన్నా, నాదెండ్ల కలుస్తున్నారని ఎదో రాజకీయ నిర్ణయం ఉంటుందని పెద్దఎత్తున ప్రచారం జరిగినా ఇది సాదాసీదా సమావేశంగానే నేతలు తేల్చి చెప్పారు. సమావేశం అనంతరం కన్నాతో కలసి మీడియాతో మాట్లాడుతూ మంచి రోజుల కోసం కలసి పనిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. బిజెపి, జనసేన వివిధ అంశాలపై కలసిపనిచేస్తాయని తెలిపారు. కన్నా లక్ష్మీనారాయణ మాత్రం మీడియా ప్రశ్నలకు ఎటువంటి సమాధానం చెప్పకుండా దాటవేశారు. జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాసయాదవ్, ఆళ్లహరి, కల్యాణం శ్రీనివాసరావు తదితరులు నాదెండ్ల వెంట ఉన్నారు.

తేమ 17 శాతం లోపు ఉండాలి

చిర్రావూరులో వరి పొలలను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మండల పరిధిలోని చిర్రావూరు గ్రామంలో బుధవారం మంగళగిరి వ్యవసాయ సంచాలకులు డి శ్రీనివాసులు రెడ్డి, ఎఒ శ్రీనివాసరావు పంట పొలాలను పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాడేపల్లి మండల వ్యవసాయ అధికారి ఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుందని, తేమ 17 శాతంలోపు ఉండాలన్నారు. వరి గ్రేడ్ ఏ రకం క్వింట రూ.2060, సాధారణ రకం రూ. 2040 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు దాన్యం మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని సూచించారు.

ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలును రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ కోరారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్బీకేల ద్వారా సివిల్ సప్లైస్ అధికారులు 17 శాతంకంటే అధికంగా తేమ శాతం ఉన్నా ఆర్బీకేల్లో కొనుగోలు చేస్తారని, రైతులు రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకు తరలించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కేరళ సామాజిక తత్వవేత్త

నారాయణ గురు జీవితం ఆదర్శనీయం

వర్సిటీ విసి ప్రొఫెసర్ రాజశేఖర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు : కేరళ సామాజిక తత్వవేత్త నారాయణ గురు జీవితం అందరికీ ఆదర్శనీయమని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్ పట్టేటి పేర్కొన్నారు. బుధవారం వైస్ ఛాన్సలర్ ఛాంబర్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ - జాషువా - పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ముద్రించిన నారాయణ గురు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ నారాయణ గురు కుల అసమానతలపై రాజీలేని పోరాటం చేశారని తెలిపారు. నారాయణ గురు పుస్తకాలు ఆవిష్కరించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. భారతీయ సామాజిక తత్వవేత్తల రచనలు మరిన్ని ముద్రించాలని ఆకాంక్షించారు. విద్యార్థి, యువజన, మేధావులు ఈ అంశం పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ - జాషువా - పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్, ఉపాధ్యక్షులు కడియం జేమ్స్, ప్రధాన కార్యదర్శి బి.శ్యాంబాబు, డీ న్ సి.డి.సి. ఆచార్య మధుబాబు, డీన్ ఆచార్య చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన సత్తెనపల్లి డిఎస్పీ

ప్రజాశక్తి-నరసరావుపేట

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిఎస్పీ

సత్తెనపల్లి డియస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి.ఆదినారాయణ బుధవారం పల్నాడు జిల్లా కార్యాలయంలో ఎస్పీ రవి శంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.విజయవాడ సిటీ పోలీస్ కమిషనరేట్లో సి.సి.ఎస్ విభాగంలో డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ, సాధారణ బదిలీల్లో సత్తెనపల్లి పోలీస్ సబ్ డివిజన్ కు డిఎస్పీగా నియమితులయ్యారు. డిఎస్పీ ఆదినారాయణ గతంలో నరసరావుపేట 2వ పట్టణ సీఐగా, సత్తెనపల్లి రూరల్ సీఐగా పనిచేశారు.ఇప్పటి వరకు సత్తెనపల్లి డిఎస్పీ గా విధులు నిర్వహించిన ఆర్.విజయభాస్కర్ రెడ్డి మంగళగిరిలోని డిజీపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: సిపిఐ

ప్రజాశక్తి - నూజెండ్ల

తుపానుతో దెబ్బ తిని పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నాయకులు అప్పరాజు పవన్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దవరం గ్రామంలో తుపాను దెబ్బతిన్న పంటలు మిర్చి, కంది, పొగాకు పొలా లను రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, రైతు లతో కలసి ఆయన పరిశీలించారు. పొలాల్లో మోకాల్లోతు నీళ్ల నిలబడి పొలాలు ఉరకెత్తిపోయాయని రైతులు తెలిపారు. గతేడాది చేసిన అప్పులు తీరలేదని, ఇప్పుడు వచ్చిన నష్టంతో అప్పులు మరింతగా పెరిగాయని వాపో యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు గతేడాది తెగుళ్లతో పంటలు నష్టపోయారని, ఇప్పుడు తుపానుతో నిండా మునిగిన రైతుల్ని మిర్చి ఎకరాకు రూ.70వేలు, పత్తి ఎకరాకు రూ.50వేలు, పొగాకు ఎకరాకు రూ.50వేలు ఇచ్చి రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు సంపత్ పిచ్చయ్య, దూదేకుల కాసిం, చక్రి వీరారెడ్డి, బత్తుల వెంకయ్య, గుమ్మ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అంచనా వేయాలి: అరవిందబాబు

ప్రజాశక్తి-నరసరావుపేట

అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులను ప్రభు త్వం ఆదుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు డిమాండ్ చేశారు. రొంపిచర్ల మండలంలోని ఎడ్వర్డ్ పేట, వి.రెడ్డిపాలెం గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు.తుఫాను ప్రభావంతో నష్ట పోయిన ప్రతి రైతు కోలుకునే ఉదారంగా నష్టపరిహారం అం దించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధి కారులతో క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలించి నష్టపరిహారం అంచనా వేయాలని ప్రభుత్వానికి సూచించారు. కారయ్క్రమంలో రైతులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చదలవాడకు మాజీ మంత్రి కాసు పరామర్శ

ప్రజాశక్తి-నరసరావుపేట

నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తండ్రి రిటైర్డ్ హెడ్ మాస్టర్ చదలవాడ మోహన్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక అమూల్యా నర్సింగ్ హోమ్ లో చదలవాడను బుధవారం మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి కలిసి పరామర్శించారు. కాసు వెంట డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి,ఎం.రామబ్రహ్మానందరావు ఉన్నారు.

గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కోసమే 'పల్లెనిద్ర'

ప్రజాశక్తి-కారెంపూడి

పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురజాల డిఎస్పీ జయరామ్ ప్రసాద్ సూచనల మేరకు కారెంపూడి పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో మండలంలోని వేపకంపల్లిలో బుధవారం పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కారెంపూడి సిఐ దార్ల. జయ కుమార్, ఎస్ఐ ఎం.రామాంజనేయులు 'పల్లెనిద్ర'లో పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మండలంలో ప్రతి రోజూ ఏదో ఒక గ్రామంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'పల్లెనిద్ర'ను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ మేరకు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ శాఖకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు వారు చెప్పారు. ప్రజలు వివాదాలకు దూరంగా ఉండి శాంతియుత వాతావరణం కోసం అందరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. 'పల్లెనిద్ర'లో స్థానిక పోలీస్ సిబ్బం దితో పాటు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

తడచిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు

ప్రజాశక్తి-ఈపూరు

తడిచిన వరి ఓదెలను పరిశీలిస్తున్న తహశీల్దార్ విజయజ్యోతికుమారి

రంగు మారిన, మొలకెత్తిన, తడిచిన ధాన్యాన్ని ప్రభు త్వం కొనుగోలు చేస్తుందని తహశీల్దార్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి అన్నారు. మండలంలోని అగ్ని గుండాల, కొచ్చర్ల గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పొలాలను బుధవారం తహసిల్దార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో రైతు లందరూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈనెల 15 న మరో అల్పపీడనం ప్రభావం ఉందని వరి కోత కోసే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

స్కీం వర్కర్లకు కనీసవేతనం రూ. 21 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-అమరావతి

అమరావతిలో నిర్వహిస్తున్న సిఐటియు మండల ప్రథమ మహాసభ

స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.21 వేలు అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాల వలన యావత్తు ప్రజానీకం అనేక కష్టాలకి గురవుతున్నారని పల్నాడు జిల్లా సిఐటియు ఉపా ధ్యక్షులు గంజిమాల రవిబాబు అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని సిఐటియు మండల ప్రథమ మహాసభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సభకు గుడిసె సతీష్ అధ్యక్షత వహించారు. గంజిమాల రవిబాబు మాట్లాడుతూ కార్మిక వర్గం సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజన చేసి కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించి వారి శ్రమ దోపిడీకి గురి చేసే విధంగా చట్టాలు రూపొందించారంటూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రాజ్యాంగంలో కార్మికులకి ఎనిమిది గంటలు పని దినాలు చట్టాలు చేసి ఉంటే ఆ చట్టాల్ని మార్చివేసి 24 గంటల పాటు ఉద్యోగ కార్మికుల్ని శ్రమ చేయించి పెట్టుబడుదారులకి దోచిపెడుతున్నారన్నారు. మరోపక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం వలన అనేకమంది కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లు పోయే ప్రమాదం కూడా ఉందని అన్నారు. ప్రైవేటీకరణ , రిజర్వేషన్ లు పోయే ప్రమాదం ఉందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ నుండి ప్రభుత్వం రూ. 35 వేల కోట్ల తీసుకొని సంక్షేమ పథకాలకు అమలు చేస్తోందని విమర్శించారు. కార్మికులకు బీమా సౌకర్యం, కొత్త కార్డులు రాకపోవటం వలన అన్యాయం జరుగుతోందన్నారు. 17 మందితో మండల సిఐటియు నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్ కె.రఫీ, బి.సూరిబాబు, ఉపాధ్యక్షులుగా నవీన్ ,సహాయ కార్యదర్శిగా సతీష్ లను ఎన్నుకున్నారు.

పురుగు మందు తాగి వ్యవసాయ కూలీ మృతి

ప్రజాశక్తి - మాచర్ల

వెల్దుర్తి మండలం మండాది గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ బారెడ్డి గోవిందరెడ్డి (45) బుధవారం పురుగు మందు తాగి మృతి చెందాడు. గోవిందరెడ్డి, అతని భార్య ఇద్దరు స్థానికంగా ఉన్న నర్సరీలో వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. సాయంకాలం వరకు వారితో వీరితో మాట్లా డుతూ తిరిగిన గోవిందరెడ్డి ఏడు గంటల సమయంలో పురుగుమందు తాగి కని పించడాన్ని గుర్తించిన బంధువులు అతన్ని ద్విచక్ర వాహనంపై తీసుకొని మాచ'ర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ గోవిందరెడ్డి మృతి చెందారు పురుగు మందు ఎందుకు తాగాడనే వివరాలు తెలియరాలేదు. మద్యం సేవించి ఆపై పురుగుమందు తాగినట్లుగా బంధువులు తెలిపారు. గోవిందరెడ్డికి ఇద్దరు కుమారులు.

రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని పిడుగురాళ్ల వ్యవసాయ శాఖ అధికారి శ్రీని వాసరావు అన్నారు. మండలంలోని జానపాడు1, జానపాడు 2 రైతు భరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు.

మార్షల్ ఆర్ట్స్ ఎంపిక పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్పై మార్షల్ ఆర్ట్స్ ఎంపిక పోటీలు శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసుమూరులో విజయవం తంగా బుధవారం ముగిశాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహమ్మద్ యాసీన్ తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు త్వరలో జరపబోయే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్పై మార్షల్ ఆర్ట్స్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ పోటీలను స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎర్రం వెంకటసుబ్బయ్య , పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు గద్దె హరిబాబులు ప్రారంభించారు. అండర్ 17 లో బాలుర విభాగంలో డి. షరీఫ్ (వెల్లల చెరువు), ఎస్. వీరేంద్ర (పొన్నూరు), షేక్ ఆసిఫ్ (చిలకలూరిపేట),ఎస్ అశోక్ (చిలకలూరిపేట), కే.సిద్ధార్థ (పొన్నూరు) ,మనీ తేజ (గుంటూరు), జావిద్ ఖాన్ (గుంటూరు) విద్యార్థు లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక కా బడ్డారు. అండర్ 14 బాలుర విభాగం లో ఎం. ప్రదీప్ కుమార్ (వెల్లలచెరు వు) ఆర్. హేమంత్ కుమార్ (వేల్పూ రు), టి.రాహుల్ పాల్ (పొన్నూరు), షేక్ అస్లాం (చిలకలూరిపేట), ఎన్ సంతోష్ (వేల్పూరు), షేక్ కీపైతుల్లా (చిలకలూరిపేట), జి ప్రవీణ్ (పొన్నూ రు) ఎంపికయ్యారు. అండర్ 14 బాలికల విభాగంలో గుంటూరు కు చెందిన ఆర్. అనూష, షేక్ అమీ రున్, షేక్ అజీజున్, టి అచ్యుత కు మారిలు, చిలకలూరిపే టకు చెందిన షేక్ రుక్సానా,షేక్ సుహానా,అష్వియా తస్నీన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు 75 త్యాళ్లూరు జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి- పెదకూరపాడు

రాష్ట్ర స్థాయిలో జరగబోయే యోగా, త్రోబాల్ క్రీడాపోటీలకు పల్నాడు జిల్లా 75 త్యాళ్లూరు జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పి డి నూతలపాటి అరుణశ్రీ బుధవారం తెలిపారు. యోగా అండర్ 14 విభాగంలో జే.ప్రశాంత్ రాజ్ ,ఈ.ఇషాంత్ ఎంపికయ్యారు. ఈ నెల 22 ,23 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా రామవరం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. త్రోబాల్ అండర్ 14లో బి.భార్గవి ,అండర్17లో వి.లక్ష్మి హేమ ఎంపికయ్యారు.వీరు ఈ నెల 17,18,19తేదీల్లో వైఎస్సార్ కడపజిల్లాలోని కమలాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

నమ్మిఓటేసినందుకు ఇదేమి కర్మ

మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

ఒక్కసారి అవకాశం అంటే నమ్మి ఓటేసినందుకు రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ వైసిపి ప్రభుత్వాన్ని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ. ఆంజనేయులు విమర్శించారు. వినుకొండ మండలంలోని నాగులవరం, పెట్టంబండ గ్రామాల్లో బుధవారం ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆం జనేయులు ఇంటింటికి తిరిగి ప్రజలు పడుతున్న అవస్థలను తెలుసుకున్నారు.

సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన చరిత్ర వైసిపి ప్రభుత్వానిదని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. మండలంలోని లగడపాడులో ఇదేం కర్మ ' నిర్వ హించారు.

ఆర్‌టిఎస్‌పై అవగాహన

ప్రజాశక్తి-చిలకలూరిపేట: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో 1 నుండి 19 వార్డుల వరకు విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి', రియల్ టైం స్ట్రాటజీ(ఆర్‌టిఎస్) పై జరిగిన అవగాహన సదస్సులో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని దిశానిర్దేశం చేశారు. అధికార పార్టీ వైఫ ల్యాలను ఇంటింటికి తిరుగుతూ వివరిం చాలని, ప్రజల సమస్యలపై ఇంటింటికి వెళుతున్న టిడిపి శ్రేణులు ప్రశ్నావళిని పూర్తి చేసి పార్టీ ప్రధాన కార్యాలయానికి పంపాలన్నారు.

'ప్రజాశక్తి' కథనానికి స్పందించిన అధికారులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఈ నెల 11వ తేదీన 'ప్రభుత్వ స్థలాల్లో ప్రైవేటు దందా', " దేన్నీ వదలరే" అనే క్యాప్షన్‌తో ప్రజాశక్తి వార్తాపత్రికలో అనధికారి కంగా వెంచర్లు వేయి చున్నారని, ప్రభుత్వ భూములు కలుపుకొని లేఅవుట్ వేయిచున్నారని, కాలువలు, పైపులైన్లు, సిమెంట్ రోడ్లు అక్రమంగా నిర్మించారని ప్రచురింపబడిన వార్తపై శ్రీయుత పల్నాడు జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ గారి ఆదేశముల మేరకు తహసీల్దార్ వినుకొండ వారు, విఆర్ఓ వినుకొండ , విలేజ్ సర్వేయర్ వినుకొండ వారు వినుకొండ గ్రామంలోని వెల్లటూరు రోడ్డు, కారంపూడి రోడ్డు పరిశీలించడమైనది. సదరు వెంచర్ల యొక్క లొకేషన్ రెవిన్యూ రికార్డ్స్ మరియు ఇరిగేషన్ అధికారులతో విచారణ జరిపించి, ప్రభుత్వ భూమి ఆక్రమించినట్లుగా నిర్ధారణ అయినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా వినుకొండ పట్టణం చుట్టుపక్కల గ్రామాల్లోని అనధికారికంగా అనుమతి లేని వెంచర్లపై ది ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చరల్ ల్యాండ్ (కన్వర్షన్ ఫర్ నాన్ అగ్రికల్చరల్ పర్పస్)యాక్ట్ -2006 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అనుమతి లేని అనధికార వెంచర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ఈ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

టిడ్కో ఇళ్లు, హెల్త్ సెంటర్ల అభివృద్ధికి కృషి

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ లో రూ.1.38 కోట్లతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో అర్బన్ హెల్త్ సెంటర్స్, టిడ్కో గృహాల నిర్మాణాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలు మీడియాకు వివరించారు. రాష్ట్రంలో 95శాతం అర్బన్ హెల్త్ సెంటర్స్ నిర్మాణం పూర్తి అయ్యిందని ఈ అర్బన్ హెల్త్ సెంటర్స్, టిడ్కో ఇళ్ళ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్స్, మున్సిపల్ అధికారులతో పాటు పాలకులు ఎంతో కృషి చేస్తున్నారు అని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 522 అర్బన్ హెల్త్ సెంటర్స్ రికార్డు స్థాయిలో పూర్తి చేయటం జరిగిందని ఇవి కాకుండా 289 హెల్త్ సెంటర్స్ మరమ్మతులు కూడా పూర్తి చేశారని తెలిపారు. హెల్త్ సెంటర్స్ లో చిన్న చిన్న వ్యాధులతో పాటు ప్రధానమైన వ్యాధులకు వైద్యులు అందుబాటులో ఉండటంతో పాటు ల్యాబ్స్,ఫార్మసీ, ఆపరేషన్ విధానం,లేబర్ రూమ్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయని శ్రీ లక్ష్మి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల 62 వేల టిడ్కో గృహాలు నిర్మాణం చేయడం జరిగిందని, లబ్ధిదారుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, బ్యాంక్‌ల నుండి రుణాలు ఇప్పించి చాలా వరకు లక్షా 50వేల గృహాలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ గృహాలలో మౌళిక వసతులు లేవని భావించే లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మున్సిపాలిటీ పరిధిలో ఉంటే ఆయా మున్సిపాలిటీ చూసుకుంటుందని చెప్పారు. గుడివాడలో 9,500 గృహాలు 80 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు.

డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న శ్రీలక్ష్మి

సీఆర్‌డీఏ పరిధిలో రాష్ట్ర సచివాలయానికి వెళ్ళే మార్గంలో కూడా ఈ గృహాల నిర్మాణం జరిగింది. అయితే ఇక్కడ గృహాల విషయానికి వస్తే అన్ని రకాల మౌళిక సదుపాయాలు ఏర్పాటు అయ్యాకనే లబ్ధిదారులకు ఇళ్ళు అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణా రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, వైసీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేసిన కాలువ

పంట కాల్వలకు నీటి సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- దుగ్గిరాల

తుఫాను ప్రభావం వలన ఇటీవల కురిసిన వర్షాలకు పంట చేలలో నీరు నిల్వ ఉండటంతో చేలలో నీటిని బయటకు పంపించేందుకు కాలువలకు సరఫరా చేసే నీటిని పూర్తిగా నిలిపివేశారు.వర్ష ప్రభావం డెల్టా వ్యాప్తంగా ఉండటంతో చివరి భూములకు కూడా నీటి సరఫరా అవసరం లేకుండా పోయింది. ఇటీవల కాలంలో పూర్తి స్థాయిలో నీటి సరఫరా నిలుపుదల చేయడం ఇదే మొదటిసారి. నిండుకుండల ప్రవహించే డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్‌కు తాడేపల్లి నుండి నీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడంతో నీటిమట్టం అడుగంటిపోయి ఉంది. దీంతో అన్ని కాలువలకు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేశారు. మరో రెండు మూడు రోజులు ఇదేవిధంగా కొనసాగే అవకాశం ఉంది.

సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

బాలల హక్కులను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి -మంగళగిరి

బాలల హక్కులను పరిరక్షించుకోవడానికి ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం మంగళగిరి ప్రెస్ క్లబ్లో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, దళితులపై దాడులు అనే అంశాలపై ఎన్జీవోస్, జీవోస్కు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గుడ్ షెఫర్డ్ ప్రతినిధి ఎల్ నాగమణి అధ్యక్ష వహించారు. సిస్టర్ లతా మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు బాలల హక్కులు అరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ మైనార్టీ నాయకురాలు నూతక్కి కృష్ణ రేఖ ,ప్రజానాట్యమండలి కళాకారులు కంచర్ల కాశీయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాది ఎస్ సురేష్, దళిత సంఘాల నాయకుడు కే రామారావు, జేఐహెచ్ నాయకులు ఎండి యూసుఫ్ పాల్గొన్నారు.

ధాన్యం అమ్మిన రైతుకు 21రోజుల్లో నగదు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఆర్‌బికేలో ధాన్యం అమ్మిన రైతులకు 21 రోజుల్లో రైతుల ఖాతాకు నగదు జమ అవుతుందని జెసి రాజకుమారి,డిఏఓ,సివిల్ సప్లయిర్ డిఎం నున్నా వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం చేబ్రోలు మండలంలోని చేబ్రోలు -1 ఆర్బికే కొనుగోలు కేంద్రంను సందర్శించి ధాన్యం కొనుగోలు విధానం ,సమస్యలు ఏమైనా ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అధికారులు సిబ్బందికి తగిన సూచనలను ఇచ్చారు.ప్రతి రైతు ధాన్యంను ఆర్బీకే కోనుగోలు కేంద్రం ద్వార అమ్ముకోవాలని ధాన్యం తేమ శాతం 17 వుండేలా చూడాలని ఎక్కువ వుంటే క్వింటాలకు ఒక కేజీ చొప్పున ధాన్యం ఎక్కువ ఇవ్వాలని తెలిపారు. అలాగే మిల్లర్లకు

కూపన్లను రైతులకు అందజేస్తున్న అధికారులు

ధాన్యంను పంపి కూపన్లు రైతులకు అందిచారు .ధాన్యాన్ని క్వింటాకు రూ.1580/- చొప్పున ధర ఉందన్నారు. కార్యక్రమంలో పొన్నూరు ఏడిఏ సిహెచ్ తిరుమల దేవి, చేబ్రోలు మండల తహశీల్దారు సుజాత ,విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

18న దళిత,గిరిజన సదస్సు

ప్రజాశక్తి - తుళ్లూరు

డిసెంబర్ 18వ తేదీన విజయవాడలో జరిగే దళిత, గిరిజన రాష్ట్ర స్థాయి సదస్సుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని దళిత,గిరిజన జెఏసి కన్వీనర్ దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ పిలుపు నిచ్చారు. సదస్సుకు సంబందించిన కరపత్రాలను బుధవారం తుళ్లూరులో పంపిణీ చేశారు .కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు భూపతి సునీల్ కుమార్, న్యాయవాది పొందుగల ప్రకాష్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ మెండెం కోటేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి వి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి-తెనాలి

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

సచివాలయ సిబ్బంది ప్రజలకు జవాబుదారిగా వ్యవహరించాలని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు అన్నారు. పట్టణంలోని 39, 40 వార్డులలోని 44, 45, 46 సచివాలయాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. సచివాలయాల్లో నిర్వహిస్తున్న రికార్డులను, ముఖ్యంగా స్పందన అర్జీల పరిష్కారం, ప్రభుత్వ పథకాలను సచివాలయంలో ప్రదర్శనగా ఉంచటాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. సందర్శకులతో మర్యాద పూర్వకంగా మెలగాలని, జాబ్ చార్ట్‌ను విధిగా పాటించాలన్నారు. కమిషనర్ వెంట సచివాలయాల సూపర్‌వైజర్లు ఉన్నారు.

నేడు సిఐటియు పెదకాకాని మండల మహాసభ

ప్రజాశక్తి -మంగళగిరి

ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు పెదకాకాని మండల సిఐటియు మహాసభ పెదకాకాని గ్రామంలోని సుందరయ్య కాలనీలోని సిఐటియు కార్యాలయంలో జరుగుతుందని సిఐటియు మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. మహాసభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పాల్గొని ప్రసంగిస్తారని, కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పగలగొట్టిన రోడ్లను బాగు చేయండి

ప్రజాశక్తి -మంగళగిరి

ఇటీవల తాగునీటి కుళాయిలకు మీటర్లు బిగించాలని ఉద్దేశంతో పట్నంలోని బాప్టిస్ట్ పేటలో సిమెంట్ రోడ్లను పగలగొట్టి పైప్ లైన్లు వేశారు. ఈ రోడ్లను బాగు చేయాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వార్డు సచివాలయ అడ్మిన్‌కు వినతిపత్రం అందచేశారు. అలాగే వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, పి ప్రేమ కుమార్, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్ పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థిని

రక్తదానంతో మరొకరికి ప్రాణ దానం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

రక్తదానం ప్రాణ దానంతో సమానమని కెఎల్ విశ్వవిద్యాలయం సలహాదారు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ అన్నారు. బుదవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని సాక్ హాలులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆరోగ్య వంతులు 18ఏళ్లు దాటిన వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూతు రమ్య పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ వైద్యశాల రక్త నిల్వ కేంద్రానికి 114 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ కె. కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఐఎస్ శర్మ రక్త దాతలకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్. జి.పార్ధసారధివర్మ, ప్రో.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, పలువురు అభినందించారు. ఈ శిబిరానికి పి. సురేష్, జి. చంద్రశేఖర్ లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే కిలారి

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

మండూస్ తుఫాన్ ప్రభావం వల్ల పొన్నూరు మండల గ్రామాలైన మాచవరం, ములుకుదురు గ్రామాలలో దెబ్బతిన్న వరి పంట పొలాలను మంగళవారం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు ఎమ్మెల్యే రోశయ్యకు తమ గోడు వినిపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మండల వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ ఎల్.పిచ్చి రెడ్డి , జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బి.రంగారావులు ఉన్నారు

దివ్యాంగుల పట్ల స్నేహంభావంతో మెలగాలి

దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ స్నేహ భావంతో మెలగాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎండిఓ కార్యాలయంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య

ఎమ్మెల్యే రోశయ్యకు పంటను చూపుతున్న రైతులు

అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని అన్నారు. వికలాంగుల అధ్యక్షులు సాంబశివరావు,సెక్రటరీ రాంబాబు నాయక్‌లు వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల తహశీల్దార్ ఎస్ శ్రీకాంత్ కేదార్నాథ్, మండల ఎంపిడిఓ బి. మారుతి శేషమాంబ, పొన్నూరు మండల పరిషత్ అధ్యక్షురాలు బి.పద్మ లీల తదిరతరులు పాల్గొన్నారు.

దుర్గాప్రసాద్‌ను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

కళాకారుడు దుర్గాప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి -తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారద్యంలో చేపట్టిన ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక పెమ్మసాని థియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన గౌరీ మహాత్యం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే పగటి వేషాల కళాకారుడు మిరియాల దుర్గాప్రసాద్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు నక్కా శివప్రభాకర్, ఎంవి ఆంజనేయులు, టి.సాంబశివరావు, కె.వేణుగోపాల్, కె.రమేష్ సత్కరించారు కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరావు, డి.భవాని, ఎం.రాఘవరావు, జి.ప్రసాద్, ఎ.కస్మిత్‌రావు, డి.భాస్కర్ పాల్గొన్నారు.

ఉత్సవాల్లో భాగంగా పోటీల నిర్వహణకు సిద్ధమవుతున్న వేదిక

వర్సిటీలో నేటి నుండి యువజనోత్సవాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 15, 16, 17 తేదీల్లో నిర్వహించే యువజనోత్సవాలకు ఏర్పాట్లన్నీ సిద్ధమైనట్లు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్ల కమిటీతో బుధవారం ఆయన సమీక్షించారు. మూడ్రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో విద్యార్థులకు వసతి, భోజనాలు ఇతర అంశాల్లో అసౌకర్యాలేమీ తలెత్తకుండా ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలన్నారు. గతంలో 2019లో ఉత్సవాలు నిర్వహించామని, కోవిడ్ నేపథ్యంలో తర్వాత నిర్వహించలేదని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా వర్సిటీ పరిధిలోని 50కి పైగా కాలేజీల నుండి విద్యార్థులు హాజరవుతారని, 23 అంశాల్లో పోటీలు ఉంటాయని, పోటీల ప్రారంభానికి ప్రత్యేక ముఖ్యఅతిథిగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి హాజరవుతారని యువజనోత్సవాల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.సునీత, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.నాగకిషోర్ వివరించారు. ఉత్సవాల్లో ర్యాగింగ్‌కు తావులేకుండా అధ్యాపకులు పర్యవేక్షించాలని రిజిస్ట్రార్ ప్రొఖెసర్ బి.కరుణ సూచించారు.

నవోదయానికి 667 దరఖాస్తులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన నవోదయం కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. జిల్లా నలుమూలల నుంచి 667 మంది ఉపాధి, ఉద్యోగ, వ్యాపారాల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. వీరిలో 32 మంది ఉద్యోగాల కోసం, 635 మంది బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. దరఖాస్తుదార్లలో ఎక్కువమంది మహిళలున్నారని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ వినాయకం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు, నవోదయం ప్రాజెక్టు అధికారి సంజీవరావు, ఆర్‌డిఒలు పాల్గొన్నారు.

నష్టాల టమో(త)ట

- కిలోకు రూ.7 అయినా దక్కక రైతు విలవిల
- కోత, రవాణా ఖర్చులూ రావడం లేదని ఆవేదన
- మొదట్లో అనావృష్టి, ఇప్పుడు అతివృష్టి దెబ్బ

గొట్టిపాడులోని టమోట పొలంలో పెరిగిన కలుపు. పొలంలోనే కుళ్లిపోతున్న కాయలు (ఇన్‌సెట్)

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఈ రోజు ధర ఎలా ఉంటుందో అని అనుకుంటూ మార్కెట్‌కు భయంభయంగా సరుకును తీసుకెళ్లే రైతులు చివరికి దిగులుగా తిరుము ముఖం పడుతున్నారు. ఎప్పటికప్పుడు ధరలను దిగ్గోస్తుండడంతో తమ రెక్కల కష్టానికి ప్రతిఫలం దక్కక రైతులు నష్టాలు మూటగట్టుకుంటున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు ఎప్పుడు ఏ రేటు నిర్ణయిస్తారోనని రైతులు నిత్యం సంశయంతో సతమతం అవుతున్నారు.

ప్రతి ఇంట్లోనూ టమోటా లేని కూరలు దాదాపు ఉండవనేది అందరికీ తెలిసిందే. అంత ప్రాధాన్యం ఉన్న దాన్ని పండించే రైతులకు మాత్రం నష్టాలు తప్పడం లేదు. అతివృష్టి, అనావృష్టితో వచ్చే నష్టాలు ఒకెత్తయితే అన్నీ బాగుండి పంట చేతికొచ్చాక మార్కెట్ ధర రూపంలో పడే దెబ్బ టమాట రైతును కన్నీరు పెట్టిస్తోంది. గురువారం వినియోగదార్ల మార్కెట్‌లో టమోట ధర రూ.20-25 వరకూ ఉండగా రైతుకు దక్కింది మాత్రం రూ.7 మాత్రమే.

నియోజకవర్గంలోని చిలకలూరిపేట, నాదెండ్ల యడ్లపాడు మండలాల్లోని కొన్ని ప్రాంతాల్లోని రైతులు 20 ఎకరాల్లో టమోట సాగు చేస్తున్నారు. చిలకలూరిపేట మండలంలో 10 ఎకరాల వరకూ సాగవుతోంది. ఈ జాబితాలో కావూరు, గొట్టిపాడు, రాజాపేట మురికిపూడి గ్రామాల్లో రైతులు సాగు చేస్తుంటారు. ఈ మొక్కలను గణపవరం, యడ్లపాడు, బొప్పేపల్లి ప్రాంతాల్లోని నర్సరీల నుండి ఒక్కో మొక్క రూపాయిన్నర వరకూ చెల్లించి కొంటారు. ఎకరాకు ఐదారు వేల వరకూ మొక్కలు అవసరం అవుతాయి. మొక్కలు నాటాక కొన్ని ఎకరాకు ఉరామరిగా వెయ్యి మొక్కల వరకూ చనిపోతాయి. వాటిని స్థానంలో మళ్లీ కొత్త (పడి) మొక్కలు నాటుతుంటారు. ఇలా ఎకరాకు ఖర్చులన్నీ కలిపి రూ.30 వేల వరకూ పెట్టుబడవుతుంది.

అనంతరం 65 రోజుల తర్వాత కాపు వస్తుంది. 30-45 రోజుల పాటు 10-15 కోతల వరకూ పంట చేతికొస్తుంది. ఎకరంలో కాయ కోతకు ఎకరాకు కనీసం ముగ్గురు కూలీలు అవసరం అవుతారు. అన్నీ అనుకూలిస్తే రోజుకు 10 ట్రేల వరకూ టమోటాలు వస్తాయి. ఒక్కో ట్రే 20 కిలోలు. ఈ ట్రేలను ఆటోల్లో మార్కెట్‌కు తరలిస్తారు. ఈ ప్రాంతం రైతులు తమ పంటను చిలకలూరిపేటలోని మార్కెట్ యార్డులో ఉన్న మార్కెట్‌కు తీసుకొస్తారు. కొంతమంది గుంటూరు, మార్టూరుకు తీసుకెళ్తారు. మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారులు ఈ పంటను రైతుల నుండి కొనుగోలు చేసి రిటైల్ వర్తకుల షాపులకు పంపుతారు. ఈ క్రమంలోనే రైతుకు విషమ పరీక్ష ఎదురవుతోంది. మార్కెట్‌లో వినియోగదార్లకు అమ్మే ధరకు, రైతుకు దక్కే ధరకూ పొంతన ఉండడం లేదు. వినియోగదారునికి కిలో రూ.20-25 పడుతుండగా రైతుకు మాత్రం రూ.5 కూడా రావడం లేదు. ఒక్కో ట్రే రూ.100కు అమ్మడమే గగనమవుతోంది. దీంతో కోత కూలి, రవాణా ఖర్చులైనా రావడం లేదని రైతులు వాపోతున్నారు. కనీసం కిలో రూ.10 అయినా ఉంటే తమకు గిట్టుబాటవుతుందని అంటున్నారు. ఒకవైపు సామాన్యులకు ధరలు అందుబాటులో లేకపోవగా మరోవైపు పండిచిన రైతులకూ గిట్టుబాటు కావడం లేదు. మధ్యలో దళారులు రైతుల కష్టాన్ని, వినియోగదారుల జేబులను కొల్లగొడుతున్నారు.

టమోటా కాయను కోశాక పండడానికి నాలుగైదు రోజుల వరకూ వ్యవధి ఉంటుంది. ఈ మధ్యలో కాయల్ని భద్రం చేసుకోవడానికి సదుపాయాల్లేక రైతులు తమ పంటను పొలాల్లోనే ఉంచుతున్నారు. దీంతో కొన్ని పాడవుతున్నాయి. కోల్డ్ స్టోరేజీ సదుపాయం కల్పిస్తే ఈ ఇబ్బంది ఉండదంటున్నారు. అవసరమైతే మంచి ధర వచ్చేదాక పంటను కోల్డ్ స్టోరేజీల్లోనే దాచుకోగలమని రైతులు చెబుతున్నారు.

రూ.10 వేల నష్టం

ముప్పాతిక ఎకరంలో టామోటా సాగు చేస్తున్నాను. కొనుగోలు, రావాణా ఖర్చులు కలిపి ఒక్కో మొక్క రూ.2.5 పడింది. ఐదారుసార్లు పడి మొక్కలు వేయాల్సి వచ్చింది. మొదట్లో వర్షాల్లేక మొక్కలు ఎండిపోతే తర్వాత వర్షాలు ఎక్కువై చనిపోయాయి. కలుపు కూడా విపరీతంగా పెరిగింది. పంటను వదిలేద్దామా? అనే స్థాయిలో కలుపుంది. అయినా ఎలాగోలా నెట్టుకొస్తు న్నాం. ఇప్పటి వరకూ నాకు రూ.25 వేలు ఖర్చు కాగా పంటమొత్తం పూర్తయ్యేసరికి రూ.10-15 వేలు కూడా వచ్చేలా లేవు. ఇటీవల వానలకు కొన్ని కాయలు కుళ్లిపోతుంటే మరికొన్ని చిన్నగానే ఉంటున్నాయి. మొత్తం పొలంలో 20 శాతం పంటే బాగుంది. అధికారుల సలహాలూ అంతంత మాత్రమే. దీనికి తోడు మార్కెట్‌లో సరైన ధరలు దక్కడం లేదు. దీంతో కూలీలను పెట్టకుండా నేను, నా భార్య మాత్రమే పని చేసుకుంటున్నాం.

కటారి శ్రీనివాసరావు, రైతు, గొట్టిపాడు.

విజ్ఞాన్స్ లారా అధ్యాపకునికి పిహెచ్‌డి

మాచవరపు సుమన్

ప్రజాశక్తి - గుంటూరు

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కాలేజీ ఇఇఇ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ మాచవరపు సుమన్‌కు కాకినాడలోని జెఎన్‌టియు పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్ర కుమార్ బుధవారం తెలిపారు. 'కంబైన్డ్ ఆపరేషన్ ఆఫ్ పవర్ సిస్టమ్ స్టెబిలైజర్ అండ్ స్టాటిక్ వార్ కంపేన్సేటర్ ఆన్ మల్టీ మెషీన్ పవర్ సిస్టమ్ యూజింగ్ హ్యూరియాస్టిక్ మెథడ్స్' అంశంపై పరిశోధన చేశారని, ఒంగోలులోని క్యూఐఎస్ సెట్‌లోని ఇఇఇ విభాగం ప్రొఫెసర్ ఎం.వేణుగోపాలరావు గైడ్‌గాను, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇఇఇ విభాగం ప్రొఫెసర్ పీవీ రమణారావు కో-గైడ్‌గాను వ్యవహరించారని వివరించారు. పరిశోధనలో భాగంగా 6 పేపర్లు ప్రముఖ ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో ప్రచురించారని తెలిపారు. మాచవరపు సుమన్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

32 మంది ఆర్‌విఆర్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - గుంటూరు

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు, యాజమాన్యం

హెటిరో లాబ్స్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కాలేజీలో బీటెక్ (కెమికల్ ఇంజినీరింగ్) చివరి సంవత్సరం చదువుతున్న 32 మంది ఉద్యోగాలు సాధించారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఎంపికైన వారికి రూ.3.2 లక్షల వార్షిక వేతనమని, ఇప్పటి వరకూ అంతర్జాతీయంగా ప్రసిద్ధి గాంచిన వివిధ కంపెనీలకు 916 మంది ఎంపికయ్యారని తెలిపారు. కాలేజీ సెక్రటరీ - కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ మానవుని జీవిత యోగ్య పరిస్థితులను మరింత మెరుగుపరచడంలో కెమికల్ ఇంజినీరింగ్ పాత్ర కీలకమన్నారు. ప్రకృతి సిద్ధమైన ఉత్పత్తుల తయారీ దిశగా విద్యార్థులు పరిశోధనలు చేయాలని సూచించారు. ఔషధ పరిశ్రమల స్థాపనలో, ఆహార వస్తువుల్లో కలిసే రసాయనాలను అరికట్టేందుకు, కాలుష్య రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని చెప్పారు. కెమికల్ ఇంజినీరింగ్ చదివిన వారికి దేశ విదేశాల్లో మంచి భవిష్యత్ ఉందని కాలేజి ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ అన్నారు. విద్యార్థుల పరిశోధనలే దేశ ఆర్థిక పురోగతికి పాటుపడతాయని ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని కాలేజి డైరెక్టర్ ఫైనాన్స్ - అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ప్రొఫెస్సర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సి.వి.సుబ్రమణ్యం, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.శివప్రసాద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు సిహెచ్.శ్రీనివాసరావు, వి.జగదీశ్ అభినందించారు.

17న కెఎల్‌యుకు రానున్న పరిశోధకులు డాక్టర్ చెన్నుపాటి జగదీష్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సూక్ష్మ ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేసే యంత్రాల రూపకల్పనతోపాటు నీటి అణువుల నుండి హైడ్రోజన్ అణువులను వేరు చేసే నానో ప్రక్రియను కనిపెట్టిన ప్రముఖ శాస్త్రవేత్త, ఆస్ట్రేలియా పరిశోధనా కేంద్రానికి చెందిన పరిశోధకులు డాక్టర్ చెన్నుపాటి జగదీష్ ఈ నెల 17న వడ్డేశ్వరంలోని కెఎల్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించనున్నారు. ఆప్టో ఎలక్ట్రానిక్స్ ఉపయోగాలపై విస్తృత చర్చకోసం వర్సిటీలో నిర్వహించే అంతర్జాతీయ వర్క్‌షాపులో ఆయన పాల్గొంటారని వర్సిటీ భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.స్వప్న బుధవారం తెలిపారు. కృష్ణా జిల్లా వల్లూరుపాలేనికి చెందిన డాక్టర్ చెన్నుపాటి జగదీష్ ఆస్ట్రేలియాలోని జాతీయ విశ్వవిద్యాలయం క్యాన్‌బెర్రాలో పరిశోధకులుగా స్థిరపడ్డారు. అత్యాధునిక మొబైల్ ఫోన్‌లలో ఉపయోగించే పోల్డబుల్ ఎల్ఇడి లైట్లు, గ్రాములో వెయ్యో వంతు మాత్రమే బరువుండే సోలార్ సెల్‌లు, మనిషి కేవలం నీడలా కాకుండా త్రీడి బొమ్మలా కనిపించే హోలో గ్రామ్‌లు వంటి అనేక ఎలక్ట్రానిక్ పరికరాలను కనిపెట్టిన డాక్టర్ జగదీష్ తన పరిశోధనల ద్వారా ఎన్నో అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఆస్ట్రేలియాలో అత్యున్నత పురుస్కారమైన కంపానియన్ ఆఫ్ ఆర్డర్‌నూ పొందినట్లు చెప్పారు. కెఎల్‌యులో నిర్వహించే వర్క్‌షాప్‌లో ఆప్టో ఎలక్ట్రానిక్స్ అప్లికేషన్స్, సెమీ కండక్టర్ నానో స్ట్రక్చర్ అంశాలపై డాక్టర్ జగదీష్ ఉపన్యసిస్తారన్నారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్.జి.పార్థసారధివర్మ, ప్రో.వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ పాల్గొన్నారు.